BHARATH SAMACHAR DIGITAL

9, మే 2026, శనివారం | భారత్ సమాచార్

# వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**భారత్ సమాచార్.నెట్, సూర్యాపేట జిల్లా:** నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజానికి దిశానిర్దేశం చేసిన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar